
andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.3 । కనిష్ఠం 26.5
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
మంగళవారం 9 ఏప్రిల్ 2024



రంజాన్ వేళలు

మంగళవారం	బుధవారం
ఇఫ్తార్ :	సహర్ :
సా. 6.36	ఉ. 4.40

ప్రతీ వస్తువుకు పరిశుద్ధత, పరిశుభ్రత ఉంది. హృదయ పరిశుభ్రత అల్లాహ్ నామస్మరణలో ఉంటుంది.



జల గోస!



- జిల్లాలో వేగంగా పడిపోతున్న భూగర్భ జలాలు
- ఎండిపోతున్న పంట పొలాలు
- నెలలోనే 1.55 మీటర్ల లోతుకు పడిపోయిన నీటిమట్టాలు
- ఎత్తిపోతున్న మోటారు బోర్లు.. ఎండుతున్న నీటి బావులు
- ప్రాజెక్టుల పరిస్థితి దయనీయం
- తీవ్ర ఆందోళనలో రైతులు
- తాగునీటికీ ఇబ్బందులే..

ఆంధ్రజ్యోతి ఫోకస్

కామారెడ్డి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో రోజురోజుకూ భూగర్భ జలాలు అడుగంటుతుండడం ఆందోళనకు గురిచేస్తోంది. ఒకే నెలలో సుమారు రెండు మీటర్ల లోతులోకి భూగర్భజలాలు పడిపోయాయి. గత ఫిబ్రవరి నెలలో జిల్లాలో భూగర్భ జలాలు 12.92మీటర్ల లోతులోకి పడిపోయాయి. భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో మోటార్ బోర్లు ఎత్తిపోతుండగా.. నీటి బావులు ఎండిపోతున్నాయి. దీంతో బోరు బావుల కింద వేసిన పంటల పొలాలు నీరు లేక బీటలు వారుతున్నాయి. జిల్లాలో మారుమూల గ్రామాలు, తండాల్లో తాగునీటి సమస్య ఎదురవుతుంది. రోజురోజుకూ ఎండలు ముదరడంతో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులలోనూ నీరు తగ్గుముఖం పడుతోంది. అదే విధంగా జిల్లాలో అధిక మొత్తంలో వరి సాగు చేయడంతో నీటి వాడకం అధికం కావడం వల్ల భూగర్భ జలాలు సైతం తగ్గుముఖం పట్టాయి. నెల వ్యవధిలోనే జిల్లాలో సరాసరిగా 1.55 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో అత్యధికంగా భూగర్భ జలాలు లోపలికి వెళ్లాయి. నీటి వాడకం ఇదే విధంగా కొనసాగితే ఏప్రిల్, మే నెలలో డేంజర్ జోన్‌లోకి పడిపోయే అవకాశం ఉంటుందని.. దీంతో తాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతాయని సంబంధిత శాఖ అధికారులే చెబుతున్నారు.

● జిల్లా సరాసరి నీటిమట్టం 14.47 మీటర్లలో..

ప్రస్తుతం జిల్లా సరాసరి 14.47 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉన్నాయి. జనవరిలో 10.95మీటర్ల లోతులోకి జలాలు ఉండగా, ఫిబ్రవరిలో 12.92 మీటర్ల లోతులోకి పడిపోయాయి. మార్చిలో 14.47 మీటర్లలోకి పాతాళ గంగా పడిపోయింది. ఈ లెక్కన నెల వ్యవధిలోనే 1.55 మీటర్ల అడుగుకు భూగర్భ జలాలు పడిపోయాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్‌లో అధిక మొత్తంలో భూగర్భ జలాలు పడిపోయినట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు.



రామారెడ్డిలో ఎండిన వరి పంట

● ఈ ప్రాంతాల్లో 20 మీటర్లకు పైనే లోతులోకి..

మార్చి, ఏప్రిల్ నెలలలోనే ఎండలు మండిపోవడంతో చెరువులు,కుంటలతో పాటు ప్రాజెక్టులలోనూ నీటి నిల్వలు తగ్గిపోతున్నాయి. దీంతో పాటు భూ గర్భజలాలు అమాంతంగా పడిపోతున్నాయి. జిల్లా భూగర్భజలాల సరాసరి నీటిమట్టం 12.70 మీటర్లలో ఉన్నాయి. అయితే పలు గ్రామాలలో 20 మీటర్లకు పైగానే లోతులోకి భూగర్భజలాలు పడిపోయాయి. పెద్దమల్లారెడ్డి 20.51 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉండగా రామలక్ష్మణ్‌పల్లి 20.75 మీటర్లలో,ఖానాపూర్ 28.27,మోతె 24.59, బంజారాతండా 3.23, కొండాపూర్ 20.80, అన్నారం 28.83, మల్లుపల్లి 33.23, దగ్గి 34.24,అంచనూర్ 22.74, గుర్జల్ 35.52, వదల్‌పర్తి 20.62,గోడ్‌మేగన్ 24.67, సిద్దాపూర్ 27.92, కన్కల్ 36.66 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయి.

● అత్యధికంగా వరి సాగు.. పెరుగుతున్న ఎండలే కారణం

జిల్లాలో ఈ యాసంగిలో లక్షల ఎకరాలలో వరి సాగు చేశారు. వరి పంటను సాగు చేయడంతోనే భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతున్నట్లు సంబంధితశాఖ అధికారులు భావిస్తున్నారు. దీనికి తోడు రోజు రోజుకు ఎండలు ముదురుతుండడంతో పాతాళ గంగా లోపలికి అమాంతంగా పడిపోతుంది. జిల్లాలో 2 లక్షల వరకు బోరు బావులు ఉన్నాయి. వీటి కింద యాసంగి సీజన్‌లో వరితో పాటు ఇతర పంటలను కూడా అధిక మొత్తంలో సాగు చేస్తున్నారు. దీంతో నీటి వినియోగం కూడా ఎక్కువగానే పెరిగింది. వరి పంటకు 1.2 హెక్టా మీటర్ల నీటి వినియోగం ఉంటే ఆరుతడి పంటలకు 0.6 హెక్టా మీటర్ల నీరు సరిపోతుంది.ఈ నేపథ్యంలో జిల్లాలో అధికమొత్తంలో వరి సాగవటంతోనే భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నట్లు సంబంధిత శాఖ అధికారులు వాపోతున్నారు. పంటల సాగుకే కాకుండా ఇతరేతర అవసరాలకు నీటి వినియోగం పెరిగింది. ఎండలు పెరుగుతుండడంతో.. నీటి వాడకం మరింత పెరుగుతుంది. నీటిని ఇదే విధంగా వాడినట్లయితే మేలో భూగర్భ జలాలు మరింత లోతులోకి పడి పోయే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది.



వట్టిపోతున్న బోర్లు

జిల్లాలో పగటిపూట ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరిగాయి. గత వారంరోజుల నుంచి జిల్లాలో 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు ముదురుతుండడంతో.. భూగర్భ జలాలు సైతం అమాంతంగా పడిపోతున్నాయి. ముఖ్యంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలో భూగర్భ జలాలు తీవ్ర స్థాయిలో అడుగంటుతున్నాయి. కామారెడ్డి పట్టణంతో పాటు గాంధారి, దోమకొండ, భిక్కనూర్, తాడ్వాయి, లింగంపేట్ మండలాల్లో భూగర్భ జలాలు 18 మీటర్లలోతులోకి పడిపోయాయి. ఎల్లారెడ్డి డివిజన్‌లో ఇదే పరిస్థితి నెలకొంటుంది. భూగర్భ జలాలు పడిపోతుండడంతో మోటర్ బోర్లు ఎత్తిపోతున్నాయి. రెండు ఇంచులు పోసే మోటర్ బోరు ప్రస్తుతం ఆఫ్ ఇంచ్‌లో పోస్తున్నాయి. మరికొన్ని చోట్ల నీటి బావులు,చెరువులు, కుంటలు అడుగంటుతున్నాయి. పంట పొలాల్లో మోటర్ బోర్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కామారెడ్డి, ఎల్లారెడ్డి డివిజన్లలోని బోరు బావుల కింద వేసిన పంటల్లో నీరు లేక బీటలు వారుతూ ఎండిపోతున్నాయి.



నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లో తగ్గుముఖం పట్టిన నీటి నిల్వలు



అడుగంటుతున్న గాంధారి మొఖరం చెరువు



దోమకొండలో ఎండిపోయిన వరి పైరును చూపిస్తున్న రైతు

రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడొచ్చు

● జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీదేవి

కామారెడ్డి టౌన్, ఏప్రిల్8: రక్తదానంతో విలువైన మరో ప్రాణాన్ని కాపాడవచ్చని జిల్లా ప్రధాన న్యాయాధికారి శ్రీదేవి అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రెడ్‌క్రాస్, జీజీహెచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధానన్యాయాధికారితో పాటు కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌లు హాజర య్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక వ్యక్తి మరోక వ్యక్తికి ఇవ్వగలిగే అత్యంత విలువైన బహుమతి ప్రాణదానం అంటే రక్తదానమని అన్నారు. రక్తాన్ని ఎర్ర రక్త కణాలు, ప్లాస్మాలుగా వేరుచేసినప్పుడు ఒకరి కంటే ఎక్కువ ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు. రక్తదానంపై అపోహలను తొలగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేశ్వర్‌రావు, సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగరాణి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి దీక్ష, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, వైస్‌ప్రెసిడెంట్ చింతల గోపి, సెక్రటరీ సురేందర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, కార్యదర్శి రఘుకుమార్, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూట ర్ రాజగోపాల్ గౌడ్, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న న్యాయాధికారి శ్రీదేవి

పాఠశాలల్లో వసతుల కల్పనే లక్ష్యం: కలెక్టర్



తిమ్మాజీవాడిలో ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్

సదాశివనగర్, ఏప్రిల్8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటులో భాగంగా తిమ్మాజీవాడి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపోనెంట్‌లపై డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిఫికేషన్, టాయిలెట్స్, మైనర్ రిపేర్‌లపై దృష్టిసారించి ఈ పనులు పూర్తి చేయడానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఈ సదాశివరెడ్డి, డీఈ వీరానంద్, బాలలింగం, ఏఈలు మారుతి, రాకేష్, ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఎంఈవో యోసప్, వీఓసునీత, హెచ్ఎం పాల్గొన్నారు.

కల్లు దుకాణాలపై నిఘా ఉంచాం

● కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ప్రొహిబిషనరీ, ఎక్సైజ్ అధికారి రవీందర్

భిక్కనూరు, ఏప్రిల్8: జిల్లాలోని అన్ని కల్లు దుకాణాలపై నిఘా పెట్టామని ఎవరైనా కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ప్రొహిబిషనరీ, ఎక్సైజ్ అధికారి రవీందర్ హెచ్చరించారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ జిల్లాలోని బాన్సువాడ, కామారెడ్డి, దోమకొండ, బిచ్కుంద, ఎల్లారెడ్డి పరిధిలో కల్తీకల్లు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 జనవరి 2024 నుంచి ఇప్పటివరకు 34 (ఏ) యాక్టు ప్రకారం జిల్లాలో 69 కేసులు నమోదు చేసి 13 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. 3.95 కిలోల నిషేధిత అల్ప్రోజోలం, 139.93కిలోల క్లోరో హైడ్రేట్, 0.460 కిలోల డైజోఫాంను స్వాధీనం చేసుకుని ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేయ్యడం జరిగిందని, వారి వద్ద నుంచి నాలుగు ద్విచక్రవాహనాలు, కారును సీజ్ చేసినట్లు జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా కల్తీ కల్లు విక్రయించిన, లైసెన్స్‌లు లేకుండా కల్లు విక్రయించిన, నిషేధిత మత్తు పదార్థాలను సరఫరా చేసిన, కల్లులో కలిపిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

ఉగాదికి స్వాగతం



● పండుగకు ముస్తాబైన జిల్లాలోని ఆలయాలు
● కామారెడ్డిలో ఆకట్టుకోనున్న ఎడ్లబండ్ల ప్రదర్శన

కామారెడ్డి టౌన్/ కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 8 :

శ్రీ క్రోధినామ తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినాన్ని మంగళవారం జిల్లాలో జరుపుకోనున్నారు. తెలుగువారికి ఈ పండుగ ఎంతో ప్రాధాన్యం. తెలుగువారింట ఉగాది పండుగంటే సంబరాల కొత్త సంవత్సరం ప్రారంభ పండుగ. జిల్లాలో ఉగాది పండుగ ఏర్పాట్లు కోసం సర్వం సిద్ధం చేశారు. జిల్లాలోని అన్ని ఆలయాలు పండుగ వేడుకల కోసం అందంగా ముస్తాబయ్యాయి. కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ఆధ్వర్యంలో వీక్లీమార్కెట్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వేద పండితుల మధ్య పంచాంగ శ్రవణాన్ని వినిపించనున్నారు. అనంతరం 4 గంటలకు ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రారంభంకానుంది. వీక్లిమార్కెట్‌లోనిముత్యాలమ్మ, పోచమ్మ,దుర్గమ్మ,ఉరడమ్మ, రాజరాజేశ్వర ఆలయాల చుట్టు ఎడ్లబండ్ల ప్రదర్శన జరిపి అక్కడి నుంచి జేపీఎన్ రోడ్, పాంచౌరస్తా, సరోజిని దేవిరోడ్, హరిజనవాడ రోడ్ల గుండా పెద్దమ్మ గుడి ఆలయం వరకు ప్రదర్శన జరిపి ముగిస్తారు. ఎడ్లబండ్లను, ఎడ్లను రంగులతో అందంగా తయారు చేసిన పోటితత్వంతో ప్రదర్శనలో ఆయా కులసంఘాలు, యువజన, తదితర సంఘాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. ఉగాది పండుగ కోసం పట్టణంలోని ముత్యాలమ్మ, మత్తడిపోచమ్మ, దుర్గమ్మ, లస్మమ్మ, పెద్దమ్మ, నల్లపోచమ్మ,గడిమైసమ్మ,వేణుగోపాలస్వామి, కోదూరి వీరహనుమాన్, హనుమాన్‌ఆలయం,పెద్దమ్మ తల్లి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయాలను ముస్తాబు చేయనున్నారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నీటి సౌకర్యం, వీధిదీపాలు, రోడ్లు చదును ఏర్పాట్లు చేయనున్నారు. ఉగాది వేడుకలకు ఆయా గ్రామాలు, మండలాల నుంచి వేలాది మంది ప్రజలు ఎడ్లబండ్ల ప్రదర్శనను వీక్షించేందుకు హాజరవుతారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. ప్రధానంగా కామారెడ్డిలోని వీక్లీ మార్కెట్‌లో ప్రతి యేటా ఎడ్లబండ్ల ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఉగాది రోజున వీక్లీమార్కెట్‌లో జరిగే ఎడ్లబండ్ల ప్రదర్శనకు మైదానం, ఆలయాలను పట్టణ అభివృద్ధి సదరు సంఘం ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు.



కామారెడ్డిలోని వీక్లీ మార్కెట్‌లో ఎడ్లబండ్ల ప్రదర్శనకు ఏర్పాట్లు

ఉగాది శుభాకాంక్షలతో

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35	నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00	సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40	సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.55,1.20,4.05,7.45,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.35,11.45,1.00,4.15,4.45,7.25,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,4.15, 4.55,7.25,7.40,10.50	సుధా - శాలిబండ 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30, 5.00,6.45,9.30,10.00,11.00
బికాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00,7.30,8.00,9.00, 10.15,11.15,1.30,2.45 4.45,8.00,10.45,11.15
		సైబర్ మాల్ - సనత్‌నగర్ 10.00,11.00,1.15,

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
బికాన్ - హైటెక్‌సిటీ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోవు - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	సైబర్ మాల్ - సనత్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




ఆర్టి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

SVC జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

ఉగాది శుభాకాంక్షలతో

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40	మంత్రామాల్- అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30
గలేరియా - పంజాగుట్ట 10.15,1.15,2.45,4.25,7.40,10.40	సుధా - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,11.00
బికాన్ - హైటెక్‌సిటీ 10.00,1.00,4.10,7.25,10.25	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.35,5.05,8.00,10.10	సైబర్ మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,7.45,10.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,1.25,4.35,7.50,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.00,1.30,4.30,7.15,10.25	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.15,1.15,4.25,7.40,10.40	సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.30,1.30,4.45,7.30,10.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.15,2.00,4.45,7.30,10.30
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.00,1.35,4.35,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,1.30,4.40,7.25,10.15	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,1.00,4.10,7.25,10.25	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.30,4.30,7.45,10.35	షా షహెన్‌షా - చింతల్ 11.30,2.45,6.30,9.45
ఎస్2 నోవు - మల్లాపూర్ 10.00,1.35,4.35,7.50,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.45,4.35,7.30,10.30	లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.35,4.35,7.45,10.25	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.40,7.40,10.40	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00,1.00,4.00,5.45, 7.00,8.30,10.00,11.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.00,4.50,7.50,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.30,4.15,7.30,10.40	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25,1.30,4.25,7.35,10.30
	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.45,1.45,4.45,7.45,10.45	

తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00	బలకాసాని (ప్రతాప్) - బార్కాస్ 11.00,2.00,6.00,9.00
సెంట్రల్ మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	ముక్త 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
తాళ్లూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	పుష్ప 70 - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	విజేత 70 - బోరబండ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
శ్రీ కృష్ణ 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శుక్రవారం నుండి
శ్రీలక్ష్మి కమం - అల్వాల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70ఎంఎం - నాచారం
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	గణేష్ 70ఎంఎం ఎ/సి - శంషాబాద్

ఉగాది శుభాకాంక్షలతో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తాళ్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
బికాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 నోవు - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	సైబర్ మాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్- అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

ఎస్2 - వరంగల్	గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	మల్టీప్లెక్స్ - గద్వాల్	జెఆర్ మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విశ్వరూప - కొత్తగూడెం
			మరాఠ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీమాక్స్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
బికాన్ - హైటెక్‌సిటీ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోవు - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	సైబర్ మాల్ - సనత్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
ఎస్‌వీసీ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు మగ్గిడి విద్యార్థిని



ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్‌8: ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వేదగిరి నిషిత స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నంకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, వ్యాయమ ఉపాధ్యాయులు మధుతెలిపారు. పదో తరగతి చదువుతున్న నిషిత పలుమార్లు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. రెండు నెలల క్రితం జరిగిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వాలీబాల్ అకాడమీ హాస్టల్ సెలక్షన్‌కు ఎంపికై ంది. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినం దించారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.

ఎరువుల షాపులను తనిఖీ చేసిన జేడీఏ



ధర్మారంలో ఎరువుల దుకా ణాలను పరిశీలిస్తున్న అధికారి వాజీద్ హుస్సేన్

డిచ్‌పల్లి,ఏప్రిల్ 8: మండలంలోని డిచ్‌పల్లి, ధర్మారం, నడిపల్లి గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ వ్యవసాయ అధికారి రాంబాబు సోమవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ... ఈ పాస్ మిషన్‌లో ఉన్న ఎరువుల బస్తాల నిల్వలు భౌతికంగా ఉన్న ఎరువుల బస్తాలను మిషన్ ద్వార ఆన్‌లైన్ చేశారు. ఎరువుల బస్తాలను రైతాంగానికి ఈ పాస్ మిషన్ ద్వారనే విక్రయాలు జరపాలని రైతులకు విక్రయించిన ఎరువులకు రశీదులు అందించాలని సూచించారు. డిచ్‌పల్లిలోని గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని జేడీఏ పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి రాంబాబు, తదితరులు ఉన్నారు.

తడపాకల్‌లో బాల కవి సమ్మేళనం



బాలకవి సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

ఏర్గట్ల, ఏప్రిల్ 8: మండలంలోని తడపాకల్ గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ క్రోధి నామ ఉగాదిని పురస్కరించుకొని ఇందూరు బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బాల కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది పండుగ గొప్పతనం, షడ్రుచులతో కూడిన పచ్చడి, ఉగాది ప్రత్యేకతను చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాములు, ప్రవీణ్ శర్మ, సుధాకర్, కృష్ణప్రసాద్, సుజాత, నరేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఆర్మూర్‌టౌన్ , ఏప్రిల్‌8: ఆర్మూర్ పట్టణ శివారులోని 63వ జాతీయ రహదారిపై పోహర్ రమేష్(55)ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. అంకాపూర్ గ్రామంలోని ఓ క్రషర్ మిషన్‌లో పని చేస్తున్న రమేష్ సైకిల్‌పై వెళ్తుండగా వెనుక వైపు నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు 108అంబులెన్స్‌కు సమాచారం అందించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమేష్ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

నిఘా నేత్రంలో నల్లూర్ గ్రామం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఆర్మూర్‌రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

ముప్కాల్, ఏప్రిల్‌8: ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసుకున్న నిఘా నేత్రాలను సోమవారం ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 26సీసీ కెమెరాలను గ్రామప్రజల సహకారంతో ఏర్పాటు చేసుకోవడం పట్ల గ్రామంలో 24గంటలు నిఘా ఉంటుందని ఆయన అన్నారు. గ్రామంలో ఏటువంటి సమస్య ఉన్న, కొత్త వ్యక్తులు కనిపించిన తమకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామంలో యువత గంజాయికి అలవాటు పడకుండా తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచాలని సూచించారు.వేసవి సెలవుల్లో విద్యార్థులు డ్యాంలోకి వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో ఎస్సై భాస్కరచారి,సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దులగుట్టపై శివాలయంలో ప్రత్యేక పూజలు

పెర్కిట్, ఏప్రిల్‌8: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 108కొబ్బరికాయలతో శివలిం గాన్ని తయారు చేసి మకుటధారణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారుతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నందీశ్వర మహరాజ్ చేతుల మీదుగా విచ్చేసిన మహిళ భక్తులందరికి కొబ్బరికాయ, కలశం అందజేశారు. ఆర్మూర్ భజన మండలి ఆధ్వర్యంలో పల్లకిసేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కుమార్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులకు రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ, అయ్యప్ప, ఎల్లమ్మతల్లి, ఏకశిల స్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ.గంగారెడ్డి కొడిగెల మల్లయ్య, బోండ్ల ఆనంద్, ప్రశాంత్‌గౌడ్, రవి, కొంతం మురళీ, సిద్దులగుట్ట సేవ సమితి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సదుపాయాలు కల్పించాలి

ఎంపీడీవో రాజా శ్రీనివాస్

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 8 : పనులు జరుగతున్న చోట ఉపాధి కూలీలకు గ్రామపంచాయతీ నుంచి నీడ నిమిత్తం టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్ల లాంటి తదితర సదుపాయాలు కల్పించాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజ శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం మండలకేంద్రం శివారులోని పల్లెచెరువులో కొనసాగుతున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో ఆయన సందర్శించి పరిశీలించారు. పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చూడాలన్నారు. పనుల చోట కూలీలకు నీడ తాగునీటి తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.పనులు జరుతున్న చోట ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా కూలీలకు అవగాహన కల్పించాలని, పనుల జరిగే చోట ఏమైనా సమస్యలు ఏర్పడుతే తనకు సమాచారం అందివ్వాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్‌లు టీఏలు, సీనియర్ మేట్‌లు ఉన్నారు.

నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు!



● ప్రారంభించినట్లు వేసిన శిలాఫలకం



● ఎత్తొండలో వృథాగా మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం

కోటగిరి,ఏప్రిల్‌8: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. గ్రామాలలో వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేసింది. ఒక్కో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి 16లక్షల రూపాయలు మంజూరు చేశారు. కోటగిరి ఉమ్మడి మండలంలో ఎత్తొంత, దోమలెడ్గి, కొత్తపల్లి గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలను నిర్మించారు. నిర్మాణాలు పూర్తి కాగా ఎత్తొండలో ఏడు నెలల క్రితం ఆరోగ్య ఉప కేంద్రాన్ని అప్పటి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఆరోగ్య ఉప కేంద్రం నాటి నుంచి నేటి వరకు ప్రారంభానికే పరిమితమైంది. ఆరోగ్య ఉప కేంద్రంలో కనీస వసతులు కల్పించకపోవడం గమనార్హం. తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఆరోగ్య ఉప కేంద్రం అలంకారప్రాయంగా మారింది. ఆరోగ్య ఉప కేంద్రానికి అనుకుని ఓ వ్యక్తి నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ పగిలిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఆరోగ్య ఉప కేంద్రం చుట్టు సమస్యలు నెలకొని ఉండడంతో సిబ్బంది సొంత భవనంలోకి వెళ్లి వైద్య పరీక్షలు అందించే పరిస్థితి లేకుండా పోయింది. ఎత్తొండ ఉప కేంద్రం పరిధిలో నాలుగు గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం ఆరోగ్య ఉప కేంద్రం గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతుంది. కొత్త భవనం సమస్యలపై అటు పాలకులకు, ఇటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన ఆరోగ్య ఉపకేంద్రంలో కనీస వసతులుకల్పించి వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైన ఉంది.

● అవస్థలు పడుతున్న ప్రజలు

ఆరోగ్య ఉప కేంద్రాలు నిరుపయోగంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి మండలంలో మలేరియా, టైఫాయిడ్, జ్వరాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. దీంతో పాటు వాక్సినేషన్, ఇతర ప్రాథమిక చికిత్సలకు సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాకపోవడంతో ప్రజలు వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్య విషయాలలో స్పం దించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అలాగే ఆరోగ్య ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులను ఆ రోగ్య ఉప కేంద్రాలను వినియోగించే విధంగాప్రజలను అవగాహనకలిగించే విధంగా కళాజాత ఏర్పాటు చేయాలన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు ముమ్మరం



భవనానికి పెయింటింగ్ వేస్తున్న దృశ్యం



కౌటింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 8: వచ్చేనెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజామాబా ద్ పార్లమెంట్ స్థాయిఎన్నికల కౌంటింగ్ కేంద్రం, డిచ్‌పల్లి 44వజాతీయ రహదరిపక్కన గల సీ ఎంసీ మెడికల్ కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నా రు. ఈనే పథ్యంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని కోరుట్ల ఆర్డీవోఆనంద్ కుమార్ ఆకస్మికంగా కౌంటింగ్ కేంద్రాన్ని, కోరుట్ల నియోజకవర్గ ఈవీయం, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాల్స్ భద్రపరిచే రూంలనుక్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనాలు చేశారు.గదులను శుభ్రం చేయాలని, వైయిట్ వాష్ చేయించాలని, గదుల్లో దుమ్ము తీసివేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయమై కార్మికశాఖ జిల్లా అధికారియోహన్‌తో ఫోన్ లో మాట్లాడి పలు సూచనాలు చేశారు.ఈకౌంటింగ్ కేంద్రంలోని మొదటి అంతస్థులో కోరుట్ల, బోధన్, ఆర్మూర్, నియోజక వర్గ స్థాయి కౌటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయ గా గ్రౌండ్ ఫ్లోర్‌లో నిజా మాబాద్ రూరల్, అర్బన్, బాల్కొండ, జగిత్యాల నియోజకవర్గ ఈవీయం కౌటింగ్ లకు ఏర్పాట్లు చేశారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణ చేస్తున్నారు.సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు.పార్కింగ్ కోసం కౌంటింగ్ కేం ద్రానికి చుట్టూ పక్క పరిసరా ప్రాం తాలలో మొరం మట్టితో చదువును చేయించారు.డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కళాశాలలో ఎంపీ స్థాయి ఓట్ల లెక్కింపు చేయడంమూడోసారి కావడం విశేషం.

పాఠశాలల్లో తక్షణమే మరమ్మతు చేయాల్సిన పనులను గుర్తించండి

సిరికొండ ఏప్రిల్ 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో ఎంపికైన పాఠశాలల్లో తక్షణమే మరమ్మతు చేయాల్సిన పనులను గుర్తించాలని పంచాయతీ రాజ్ ఏఈ అహ్మద్ హుస్సేన్ ప్రధానోపాధ్యాయులను సూచించారు. సిరికొండ హైస్కూల్లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఏఈ అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రభుత్వానికి పంపించాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభం కాకముందే పూర్తి చేయగలిగే పనులను గుర్తించాలన్నారు.విద్యార్థులకు తాగు నీటి వసతి,తరగతి గదుల్లో విద్యుత్ సరఫరా, వాష్ రూముల(టాయిలెట్ గదుల)మరమ్మతు లాంటి పనుల గుర్తించాలన్నారు. బాలికల కోసం ప్రత్యేకంగా టాయిలెట్ గదుల నిర్మాణం తదితర అంశాలపై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల కన్వీనర్, చైర్మన్‌లకు అవగాహన కల్పించారు.నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని, తనిఖీ అధికారులు వచ్చినప్పుడు పూర్తి ఆధారాలను చూపించాలని ఏఈ అహ్మద్ హుస్సేన్ కోరారు. కార్యక్రమంలో సిరికొండ, గడ్కోల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సతీష్‌కుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

కమ్మర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ఎంపికైన పాఠశాలల్లో తక్షణమే మౌలికవసతులు కల్పన, మరమ్మత్తు పనులు ప్రభుత్వ ఆదేశాను సారం చేపట్టి వేసవి సెలవుల చివరిలోగా పూర్తిచేయాలని ని మండలస్థాయి అధికారులు సూచించారు. సోమవారం ఎంపీపీ కార్యాయలంలో ఎంపీడీవో అధ్యక్షతన మండంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐకేపీ వీవోలతో వర్క్‌షాప్ నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు తాగు నీటి వసతి, తరగతి గదుల్లో విద్యుత్ సరాఫరా, మరుగుదొడ్ల మరమ్మతు లాంటి పనులను చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల కన్వీనర్, ఛైర్మన్‌లకు అవగాహన కల్పించారు. నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనన్నారు, తనిఖీ బృందాలు వచ్చినప్పుడు చేపట్టిన పనుల వివరాలు చూపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజ శ్రీనివాస్, ఎంఈవో ఎస్ ఆంధ్రయ్య, ఏఈ పీఆర్ గట్ల శ్రీనివాసులు, మండల సూపరింటెండెంట్ మైలారం గంగాధర్ వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఈ అహ్మద్ హుస్సేన్

ముప్కాల్: ఎంపిక చేయబడ్డ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మ ప్రభుత్వ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10నాటికి మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. సోమవారం బాల్కొండ మండల కేంద్రంలో మండల విద్యావనరుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్కొండ, మండలంలో 15పాఠశాలలు, మెండోర మండలంలో 15 పాఠశాలలో, ముప్కాల్ మండలంలో 11 పాఠశాలలో మహిళ సమాఖ్య ఛైర్‌పర్సన్, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నాలుగు ప్రధాన అంశాలైన విద్యార్థులందరికి తాగునీరు సౌకర్యం, విద్యుదీకరణ, మైనర్ రిపేరింగ్, వాటర్ ఏర్పాట్లు, బాలికల ప్రత్యేక టాయిలెట్ల జూన్ 10నాటికి చేసి పూర్తి చేయాలని ఈ సమావేశంలో సూచించారు. ఇంజనీర్లు, మండల అభివృద్ధి అధికారులు, విద్యాకమిటీ పాల్గొన్నారు.

కారేపల్లి ఘాట్‌రోడ్‌లో స్కూల్ బస్సుకు ప్రమాదం

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్ 8: పరిమితికి మించి విద్యార్థులతో వస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సు స్టీరింగ్ రాడ్ విరిరి చెట్టును ఢీ కొట్టిన ఘటన భీమ్‌గల్ మండలంలోని కారేపల్లి గండి ఘాట్ రోడ్డు సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో విద్యార్థులకు స్వల్పగాయాలయ్యాయి. విద్యార్థులకు పెనుప్రమాదం తప్పింది. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు. స్కూల్ అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

● ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సు

భీమ్‌గల్ మండలంలోని కారేపల్లి గ్రామ శివారులోని ఘాట్ రోడ్డు మూలమలుపు వద్ద సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో భీమ్‌గల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిని బస్సు ప్రమాదానికి గురైంది. బస్సులో సుమారు రహత్‌నగర్, కారేపల్లి గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులు 90 మంది విద్యార్థులు బస్సులో ఉన్నారు. స్కూల్ బస్సు ఫిట్‌నెస్ లేని కారణంగా స్టీరింగ్ రాడ్ విరిగినట్లు విద్యార్థుల తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ బస్సులో 40 నుంచి 50 మంది విద్యార్థులను తరలించాలి. నిబంధనలకు విరుద్ధంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తిపడి అత్యాశతో 90 మంది వరకు విద్యార్థులను ఒకేసారి తరలిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీజులు మాత్రం ముక్కుపిండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను వాడుతున్నారని వాపోయారు.

● మచ్చుకైనా కనిపించని ఆర్టీఏ తనిఖీలు

ప్రైవేట్ స్కూల్‌లలో విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులపై ఆర్టీఏ అధికారులు ఎటువంటి తనిఖీలు చేయడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు. సోమవారం కారేపల్లి శివారులో ప్రమాదానికి గురైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బస్సుకు ఎటువంటి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.



ప్రమాదం జరిగిన ప్రాంతంలోని బస్సు



కారేపల్లి గండివద్ద చెట్టను ఢీకొన్న కృష్ణవేణి లెంట్ స్కూల్ బస్సు

గ్రామాల్లో తాగునీటి సమస్యరావొద్దు

● డిచ్‌పల్లి మండల స్పెషల్ ఆఫీసర్ యోహన్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 8: మండలంలోని ఏ గ్రామంలో కూడా తాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేక అధికారి జిల్లా కార్మిక శాఖ అధికారి యోహన్ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ ధర్మేందర్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారుతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనాలు చేశారు.పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు.నిర్లక్ష్యం వహిస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతులకు సేంద్రీయ ఎరువులపై అవగాహన

డొంకేశ్వర్ ఏప్రిల్ 8: రైతులు పంటలు పండించే ముందు భూసార పరీక్షలు నిర్వహించి వచ్చిన ఫలితాలకు అనుగుణంగా సేంద్రీయ ఎరువులను వినియోగించాలని గ్రోమోర్ జిల్లా మేనేజర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం డొంకేశ్వర్ మండలంలోని అన్నారం, సిర్పూర్ గ్రామాలలో సేంద్రీయ ఎరువులపై అవగాహన కల్పించారు. రైతులు పసుపు వరి, మొక్కజొన్న, తదితర పంట వేసే ముందు రెండేళ్ళకు ఒకసారి భూసార పరీక్షలు తప్పనిసరి నిర్వహించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ సిబ్బంది ప్రణయ్, సొసైటీ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగానికి ఒక ప్రత్యేకత ఉంది

సంగారెడ్డి సీనియర్ సివిల్ న్యాయాధికారి డా.రాధాకృష్ణ చౌహన్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 8: భారత రాజాంగానికి ఒక ప్రత్యేకత కలిగి ఉందని, ప్రపంచ దేశాల సుపరిపాలన విధానాలకు రాజ్యాంగం ద్వారా దేశంలో ఆచరిస్తున్నరని సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ న్యాయాధికారి రాధాకృష్ణ చౌహన్ అన్నారు. సోమవారం వర్సిటీలో కొనసాగుతున్న గ్రూప్ 1 కోచింగ్ తరగతుల కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హక్కులతో పాటు విధులను భారత రాజ్యాంగం గురించి చర్చించారని కులాలకు మతాలకు అతీతంగా భారత రాజ్యాంగం తన విశిష్టతను కాపాడుకుంటుందన్నారు.వర్సిటీలో గ్రూప్-1కోచింగ్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి, రాధ కృష్ణ చౌహన్‌ను ఘనం గా సన్మానించారు.ఈకార్యక్రమంలో కాంపిటెటీవ్ సెల్‌డైరెక్టర్ కేవీ రమణచారి, కామర్స్ డీన్ రాంబాబు,కాంట్రాక్టు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్ , ఏప్రిల్‌8: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఆదివారం రాత్రి పేకాట రాయుళ్ళను అరెస్టు చేసి పోలీసులు తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని సుమారు రూ.10వేల నగదు, స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

మోస్రా,ఏప్రిల్‌8: మోస్రా మండల కేంద్రానికి చెందిన దూపల్లి సాయిలు(48)అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ కృష్ణ కుమార్ తెలిపారు. అతను కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై ప్రతి చిన్న విషయంలో ఇంట్లో గొడవ పడేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడు గ్రామ పంచాతీలో ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహించే వాడని పేర్కొన్నారు.

బోధన్‌లో భారీ వర్షం

బోధన్‌రూరల్,ఏప్రిల్‌8: బోధన్‌లో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ రాత్రి భారీ వర్షం జోరందుకుంది. భారీ వర్షానికి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల ఈదురు గాలులతో చెట్లు పడిపోయాయి. రోడ్లపై ఆరబోసిన ధాన్యం రైతులు ఇబ్బందులు పడ్డారు.

బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్

బోధన్‌రూరల్,ఏప్రిల్‌8: బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్ అలియాస్ రాహిల్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ప్రజా భవన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో ఆయన నిందితుడిగా ఉన్న విషయం విదితమే. ఘటన తర్వాత రాహిల్ దుబాయ్ వెళ్లాడు. అక్కడి నుండి సోమవారం హైదరాబాద్ రాగానే పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి 14రోజుల పాటు రిమాండ్‌కు తరలించారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

రెంజల్,ఏప్రిల్‌8: మండలంలోని దూపల్లి గ్రామానికి చెందిన బోయి చిన్న లస్మయ్య(55)అనే వ్యక్తి ఆదివారం గ్రామంలోని పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో తెప్పపై నుంచి ప్రమాదవశాత్తు నీటిలో జారిపడడంతో స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఎంత వెతికిన మృతదేహం ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం ఉదయం అటు వైపునకు వెళ్లిన గ్రామస్థులకు చెరువులో తేలియాడుతున్న మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని జాలర్ల సహాయంతో బయటకు తీయించారు. మృతుడి కొడుకు చిన్న భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ సాయన్న తెలిపారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ఎడపల్లి, ఏప్రిల్ 8: ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ మైనర్ బాలికకు వివాహం కుదిరందని, త్వరలో వివాహం జరుపబోతున్నారనే సమాచాం రావడంతో సమాచారం అందుకున్న బాల్య వివాహ నిరోధక అధికారులు సోమవారం మైనర్ బాలిక ఇంటికి వెళ్లి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. బాల్య వివాహాలు చేస్తే జరిగే అనర్థాలను మైనర్ బాలిక కుటుంబ సభ్యులకు, బాలికకు, గ్రామ పెద్దలకు వివరించారు. బాల్య వివాహంచేయడం చట్టవిరుద్ధం అనివివాహాన్ని రద్దు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయరాణి ఉన్నారు.

అవినీతిలేని వ్యక్తిని కౌన్సిలర్‌లు చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవాలి

- ఓటువేసి గెలిపించిన ప్రజల శ్రేయస్సుకోసం ఆలోచించాలి
- కాంగ్రెస్ అవిశ్వాసం పెడితే బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు ఎలా మద్దతు ప్రకటిస్తారు
- కామారెడ్డిలో అవినీతికి ఆజ్యం పోసింది షబ్బీర్‌అలీ
- గంపగోవర్ధన్, షబ్బీర్‌అలీ, నయిం, ముజీబొద్దీన్‌లు అవినీతికి మూల స్తంభాలు
- పార్టీలకు అతీతంగా మంచివ్యక్తిని చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవాలి : ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 8:అవినీతిలేని వ్యక్తిని నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవాలని, ఓటువేసి గెలిపించిన ప్రజల శ్రేయస్సును ఆలోచించాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కౌన్సిలర్‌లకు సూచించారు. సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డిలో రాజకీయ మార్పు రావాలని, అవినీతి రహిత కామారెడ్డిని చూడడమే నా లక్ష్యమని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ పాలకవర్గం ఏర్పడినప్పుడు కాంగ్రెస్‌లో నలుగురు కౌన్సిలర్‌లు మాత్రమే ఉన్నారని ప్రభుత్వం మారగానే 27 మంది కౌన్సిలర్‌లకు చేరారని అన్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌కు చెందిన చైర్‌పర్సన్ నిట్టుజాహ్నవిపై అవిశ్వాసంను ప్రకటించారని తెలిపారు. చైర్‌పర్సన్‌ను దింపివేయాలంటే 34 మంది కౌన్సిలర్‌ల బలం ఉండాలని కాంగ్రెస్‌కు సంఖ్య బలం తక్కువగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నుంచి మరో 10 మంది కౌన్సిలర్‌లు సపోర్టుచేసి స్వంత పార్టీ చైర్‌పర్సన్‌ను పదవి నుంచి దింపేశారని అన్నారు.చైర్‌పర్సన్ అవినీతి చేస్తే బీఆర్ఎస్ పార్టీలో మిగిలిన ఏ కౌన్సిలర్ చైర్‌పర్సన్ పదవికి పనికిరారా అని ప్రశ్నించారు. కేవలం కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం కౌన్సిలర్‌లను బలిచేశారని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ముజిబొద్దిన్‌కు 10 మంది కౌన్సిలర్‌లను కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎలా ఓటువేయాలని పంపిస్తారని వీళ్లంతా మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌ను కాదని వెళ్లారా అని అన్నారు.బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు వెళ్లి షబ్బీర్‌అలీ అనుచరులకు, నయిమ్ చెప్పిన వారికి ఓటువేయలేదా అని అన్నారు. సర్వేనంబర్ 6 కబ్జాలో ఉన్నది ఈ నలుగురే కదా..మాస్టర్‌ప్లాన్ వెనుక ఉన్నది ఆ నలుగురే కదా అని ఆరోపించారు. ఇప్పుడు అవినీతి ఎక్కడ జరిగిందో ఇట్టె తెలిసిపోతుందని, చైర్‌పర్సన్ నిట్టుజాహ్నవిని పదవి నుంచి దింపి అవినీతి అంతమైందని షబ్బీర్‌అలీ ప్రకటించాడని అసలు అవినీతి చెట్టు ఆ పెద్దమనిషి అయితే కొమ్మలు వీరంతా కదా అని అన్నారు.కామారెడ్డిలో అవినీతికి ఆజ్యంపోసింది షబ్బీర్‌అలీ అని అన్నారు. వందల ఎకరాలలో వీళ్ల స్కాములు చేసి చైర్‌పర్సన్ నిట్టుజాహ్నవి తండ్రి నిట్టువేణుగోపాల్‌రావుకు చిన్నచిన్న వాటిలో లక్షల్లో అందేలా చూశారని ప్రజాదర్బార్‌లో నిట్టువేణు అవినీతికి పాల్పడ్డారని ఒక్క ఫిర్యాదు కూడా ప్రజల నుంచి రాలేదని అన్నారు. జయశంకర్‌కాలనీలో 20 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ కబ్జా చేసి ఆభూములు మాజీ ఎమ్మెల్యే కొడుకు గంపశశాంక్, ఆయన కూతురు పేర్ల మీద రిజిస్టర్ చేయలేదా ఎన్నికలప్పుడు 1000 గజాలు క్యాన్సల్ చేసుకోలేదా అని ప్రశ్నించారు. ఇలా అవినీతికి పాల్పడుతున్న వారి గురించి కౌన్సిలర్‌లు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. మున్సిపాలిటిలో రూ.45 కోట్ల బకాయి ఉందని,17 కోట్లు కరెంటు బిల్లు కట్టాలని,4.5 కోట్లు కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, రూ.22 కోట్లు హడ్కఫండ్ రావాల్సి ఉందని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రావద్దని జిల్లా ఇంచార్జ్‌మంత్రి జూపల్లి కృష్ణరావుతో కొట్లాడి రూ.4 కోట్లు తాగునీటి వసతి కోసం మంజూరుచేసుకుంటే షబ్బీర్‌అలీ ఏమో కౌన్సిలర్‌లకు రోడ్లకోసం రూ.5 కోట్లు ఇవ్వాలని పెట్టారని తెలిపారు. మొదట ప్రజల కు తాగునీరు ముఖ్యమా...రోడ్లు ముఖ్యమా...కౌన్సిలర్‌లు ఆలోచించాలని అన్నారు. మార్కెట్‌లో ట్యాక్స్ కోసం అధికారులు వెళ్తె నయింపేరు చెబుతున్నారని ఎలక్షన్ కోడ్ తర్వాత టాక్స్ కట్టాల్సిన మోస్ట్ బకాయి వాళ్ల పేర్లు బయటపెట్టి డప్పు పెట్టి చాటింపు వేయిస్తానని తెలి పారు.ఈనెల 15 న నిర్వహించే చైర్‌పర్సన్ ఎన్నికపై మున్సిపల్ కౌన్సిల ర్‌లు ఒక్కసారి ఆలోచించాలని నీతి నిజాయితీ ఉన్న ఏ అభ్యర్థినైన పార్టీలకు అతీతంగా నిలబెట్టి గెలిపించుకోండని తనతో పాటు తమ కౌన్సిలర్‌లు సహకరిస్తారని అలా కాదని అవినీతిపరులను అందలం ఎక్కించేందుకు సహకరిస్తే బీజేపీ చైర్‌పర్సన్‌కు పోటిపడుతుందని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

మానసిక వ్యాధిగ్రస్తులకు చికిత్స

సదాశివనగర్,ఏప్రిల్8:మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు తప్పకుండా చికిత్సలు చేయించుకోవాలని వైద్యాధికారిని ఆస్మా తెలిపారు. సోమవారం సదాశివనగర్ పీహెచ్‌సీలో మానసిక వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతినెల రెండో సోమవారం పీహెచ్‌సీలో మానసిక వ్యాధిగ్రస్తులకు డాక్టర్ రమణ అందిస్తారని తెలిపారు. మతిమరుపు, నిద్రలేమి, అతినిద్ర, ఫిట్స్, అతికోపం, ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలు అధిగమించాల్సిన తీరు,ఆల్కహాల్ సంబంధిత వాటిని మాన్పించుటకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరాజు,సూపర్‌వైజర్, ఫార్మాసిస్ట్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో కూలీల సంఖ్య పెంచాలి

తాడ్వాయి,ఏప్రిల్ 8:ఉపాధి హామీపనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీఓ చందర్‌నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని సంతాయిపేట, చిట్యాల, తాడ్వాయి గ్రామాలలో ఉపాధి పనులను పరిశీలించారు.అనంతరం నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు మంచి కూలీ అందిస్తోందని ఈ అవకాశాన్ని తెలిపారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాజిద్‌అలీ, ఎంపీఓ ఎఫ్‌సీబారాణి, ఉపాధి హామీ అధికారులు,కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఏవో

ఏర్గట్ల, ఏప్రిల్ 8: మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సందర్శించారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించిన 17 శాతం వరకు తగకుండా చూడాలని, ఆ తరువాతే ధాన్యాన్ని తీసుకోవాలని తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వర్షసూచనలు ఉన్నందున ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్‌లు అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో 50మంది కాంగ్రెస్‌లో చేరిక

డిచ్‌పల్లి, ఏప్రిల్ 8: రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి సమక్షంలో ఘన్‌పూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 50మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి కండువలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో డిచ్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ కావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు పోలసాని శ్రీనివాస్, కంచెట్టి గంగాధర్, డాక్టర్ షాదుల్ల, డాక్టర్ లింబాద్రి తో పాటు పార్టీలో చేరిన వారిలో భూపతి, గణేశ్, కృష్ణ తేజా, సాయిలు, రవి, జనార్థన్, హన్మంతు, హరిదాస్, సురేశ్,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

జీపీ ట్రాక్టర్ డ్రైవర్ మృతి బాధకరం

మోస్రా,ఏప్రిల్8: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న దూపల్లి సాయిలు మృతి చెందడం బాధకరమని డీఎల్‌పీవో సాయిబాబా అన్నారు. సోమవారం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రఫీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల ఆవరణలో మురికి కాల్వ పనులు

- తాత్కాలికంగా కాల్వలు తవ్విస్తున్న అధికారులు


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నిజాంసాగర్,ఏప్రిల్ 8: మండలంలోని అచ్చంపేట గ్రామంలోని గురు కుల పాఠశాల ఆవరణ మంతా మురికి నీటితో దుర్వాసన వెదజల్లుతున్నాయి. సోమవారం మండల స్థాయి అధికారులు నూతన కాల్వలు తవ్వి స్తున్నారు. పాఠశాల నిర్మాణమై 7 సంవత్సరాలు గడుస్తుండ టంతో పాఠశాల ఆవరణలో నిర్మించిన సెప్టిక్ ట్యాంకు, అవుట్ లైన్లు పగిలి పోవడంతో విద్యా ర్థులు అనేక పాట్లు పడుతుండే వారు. జిల్లాస్థాయి అధికారులు, ప్రజా ప్రతి నిధులకు విన్నవించినా ఫలితం లేదు. మురికి కూపంగా మారి దుర్వాసన వెదజల్లుతున్న స్థానంలో కాల్వలు చేపట్టారు. మరుగుదొడ్లు, స్నానపు గదుల నుంచికొత్త పైపులువేసేందుకు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ తామని ఎంపీడీవోతెలిపారు. దుర్వాసన వెదజల్లకుండా చర్యలు చేపడతామ న్నారు. ఆయన వెంట ఎంపీవో యాదగిరి, శ్రీనివాస్, జీపీకార్యదర్శి ఉన్నారు.

పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్, ఏప్రిల్ 8: పార్టీ కార్యకర్తల ద్వారానే గ్రామాల్లో పార్టీ అభివృద్ధి చెందుతోందని, వారి వల్లనే అభివృద్ధి చెందుతున్నందున వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు అన్నారు. సోమవారం మండలంలోని తడి హిప్పర్గ గ్రామంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి బలంకార్యకర్తలేనని, వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా నేనున్నానంటూ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెందుతోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు హామీ నెరవేరుస్తోందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం తడి హిప్పర్గలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సంగమేశ్వర్, సాయిలు, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ (జుక్కల్): ప్రజా సమస్యలను తెలుసుకోవ డానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు జుక్కల్‌లో ఉదయాన్నే స్వతాహాగా కారు నడుపుకుంటూ ప్రజలతో కలిసి మమేకమయ్యారు. జుక్కల్‌లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఆడిటోరియాన్ని పరిశీలించారు. జుక్కల్ మున్సిపాలిటి కార్మికులతో కలిసి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జడ్పీటీసీ దాదారావు పటేల్ నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. అంబేద్కర్ చౌరస్తాలో గల టిఫిన్ సెంటర్‌లో సామాన్యుడిలా అందరితో కలిసి టిఫిన్ చేసి, టీ తాగి కాసేపు ప్రజలతో మాట్లాడారు. ప్రజలతో సమస్యలను తెలుసుకునేందుకు సామాన్యుడిలా ఎమ్మెల్యే మమేకం కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదు

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 8:కామారెడ్డి జిల్లాలో గత రెండువారాలుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదుకాగా సోమవారం మాత్రం 40 డిగ్రీల లోపు నమోదయ్యాయి. డొంగ్లి 39.8,కామారెడ్డి పట్టణంలోని పాత రాజంపేట 39.7,పిట్లం 39.6,బిచ్కుంద 39.4, నిజాంసాగర్ మండల హసన్‌పల్లి 39.4,రాజంపేట మండలం ఆర్గోండ 38.7, నస్రూళ్లబాద్,మద్నూర్, పెద్దకొడప్‌గల్, తాడ్వాయి,నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి,గాంధారి, బీబీపేట, జుక్కల్,భిక్కనూర్ తదితర మండలాల్లో 38 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుయ్యాయి.

విశ్వకర్మ నూతన కార్యవర్గం ఎన్నిక

రామారెడ్డి,ఏప్రిల్8: రామారెడ్డిమండల కేంద్రానికి చెందిన గ్రామ విశ్వకర్మ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వడ్ల లక్ష్మీరాజ్యం, ఉపాధ్యాక్షులుగా ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా వడ్ల స్వామి, కోశాధికారిగా గాయత్రి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా వడ్ల నవీన్ తదితరులతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు.

ఉగాది ఉత్సవాలను విజయవంతం చేయండి

బాన్సువాడటౌన్ , ఏప్రిల్ 8: పట్టణంలోని శ్రీరామ ఆలయంలో మంగళవారం నిర్వహించబోయే ఉగాది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమాకాంత్‌రావు , ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి భక్తులను కోరారు.ఆలయ ప్రధాన అర్చకులు మధుసూధన శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అభిషేకాలు,అర్చనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

రూ.300 వచ్చేవిధంగా పనులు చేయాలి

లింగంపేట, ఏప్రిల్ 8: ఉపాధి కూలీలు ఎండలు తీవ్రంగా ఉన్నదున ఉదయం 6.30నుంచి 10.00గలకు వరకు పనులు చేయాలని అట్టి పనుల కొలతలు రూ.300వచ్చేవిదంగా చూసుకోవాలని ఎంపీడీవో నరేష్ కూలీలతో అన్నారు. ఆయన ఆదివారం లింగంపేట మండలంలోని పొల్కంపేట, కన్నాపూర్ గ్రామాలలోని ఊటకుంటలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. మీగ్రామాలలో తాగునీటి సమస్య ఉంటే తెలియజేయాలని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామపంచాయతీలో 150నుంచి 200మంది కూలీలు వచ్చే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మస్టర్‌లను పరిశీలించారు. రెండు గ్రామాలలోని నర్సరీలను పరిశీలించి నర్సరీలలోని మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి అశ్వక్, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు ఉన్నారు.

ఎలుగుబంటి సంచారం

లింగంపేట, ఏప్రిల్ 8 : లింగంపేట మండలంలోని చింతల్‌గుట్ట తండాలో ఎలుగుబంటి సంచరిస్తుందని తండా వసులు భయందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా ఎలుగుబంటి తండా సమీపంలోని కుంటలోకి వస్తుందని కుంట పక్క నుంచే తండాకు దారి ఉందని రాత్రి వెళ ఆ దారి గుండా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవల్సి వస్తుందనివారు బిక్కు బిక్కు మంటున్నారు. అటవి శాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటి తండాలోకి రాకుండా చూడాలని తండావాసులు కోరుతున్నారు. .

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మర్లు సాయిబాబు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 8: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ భవన ప్రాంగణం వద్ద సోమవారం నాడు జరిగిన నెల వారి కార్మికుల సమావేశంలో ఎల్లారెడ్డి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా మర్లు సాయిబాబును ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సాయిబాబు మాట్లాడుతూ తన పై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం, స్థానిక కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులను ఐకమత్యం చేయడానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ నాయకులుగా మండల ఉపాధ్యక్షులుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కాంతారావు, కార్యదర్శిగా దావీద్, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారుడిగా తదితరులు పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణ సంఘ కార్యవర్గం ఎన్నిక

లింగంపేట, ఏప్రిల్ 8: లింగంపేట నాయిబ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మంగళి నర్సింలు, కార్యదర్శిగా స్వామి, కోషాధి కారిగా రమేష్, సలహదారులుగా లక్ష్మీనారాయణ, సాయిలులను ఎన్నుకున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు బాలకిషన్ తెలిపారు.

కామారెడ్డి మీద కన్నేసిండనే కేసీఆర్‌ను ఓడించావ్

- భిక్కనూరు ఎంపీపీ గాల్‌రెడ్డి


భిక్కనూరులో మాట్లాడుతున్న ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు, ఏప్రిల్ 8: కామారెడ్డి మీద కన్నేసిండనే కోపంతోనే కేసీఆర్‌ను కామారెడ్డిలో ఓడించావని.. ఈ విషయం కామారెడ్డి నియోజక వర్గంలో ఎవరిని అడిగిన చెబుతారని మాజీ ఎమ్మెల్యే గంపగోవర్ధన్‌ను ఉద్దేశించి భిక్కనూరు ఎంపీపీ గాల్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. సోమవారం భిక్కనూరులో ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో గంపగోవర్ధన్ మాట్లాడుతూ తనను ఎక్కడో ఉండే అతన్ని ఎం పీటీసీ గా గెలిపించుకుని ఎంపీపీ చేస్తే అతను రూ.30లక్షలకు అమ్ము డుపో యినట్లు ఆరోపణలు చేశాడని, తాను రూ.30లక్షలకు అమ్ముడు పోయి నట్లు నిరుపిస్తావా? అని అన్నారు. రైతులను కించపర్చడం సిగ్గుచేట న్నారు. తాను ఎవరికి అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అది తమరికి కూడా తెలుసునని, కేవలం మీ తీరు నచ్చక, అసెంబ్లీ ఎన్ని కల సమ యంలో మీరు శుభం ఫంక్షన్‌హాల్‌లో నాలుగు మండలాల నాయకుల మధ్య నన్ను అన్న మాటలకు బాధపడుతూ కాంగ్రెస్ ప్రజ లకు ఇచ్చి న హామీలు నచ్చి మాత్రమే కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బీంరెడ్డి, పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ సిద్దరాములు, నాయకులు లింగా రెడ్డి, పోతిరెడ్డి, దయాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలో ఏర్పాట్ల పరిశీలన

బాన్సువాడటౌన్, ఏప్రిల్ 8: రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలునిర్వహించే ప్రార్థనా స్థలం ఈద్గాలో ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్ పరిశీలించారు. ప్రార్థనా స్థలం పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జుబేర్,నాయకులు ఉదయ్, దావూద్ తదితరులున్నారు.

ఉగాది పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

దోమకొండ, ఏప్రిల్ 8:ఉగాది పండగను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎస్సై గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్లబండ్లను కేటాయించిన సిరియల్ నంబర్‌ల ప్రకారమే తీసుకెళ్లాలన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు పోలీసులకు సహకరించి పండగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఎవరైన నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసుల సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీతారాం మధు, గడికోట మేనేజర్‌బాబ్జి నరేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మాజీ జడ్పీటీసీ రాజీనామా

గాంధారి, ఏప్రిల్ 8:బీఆర్ఎస్‌పార్టీకి చెందిన మాజీ జడ్పీటీసీ తానాజీరావు సోమవారం రాజీనామా చేశారు.మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు మదుసూదన్ రావు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీలో కొనసాగిఐదు సంవత్సరాలు జడ్పీటీసీగా పనిచేశారు.

బీబీపాటిల్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదు : కాంగ్రెస్

లింగంపేట, ఏప్రిల్ 8 : బీబీపాటిల్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఎలాంటి అభివృద్ధి చేయలేదని నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు బుర్రనారాగౌడ్ అన్నారు. ఆయన ఆదివారం లింగంపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలు ఎంపీగా ఉండి ఏఒక్క గ్రామానికి రాలేదని, ఏ కార్యకర్తను ఆదుకోలేదని ఆయన విమర్శించారు. పార్లమెంట్‌లోను జహిరాబాద్ పార్లమెంట్ అభివృద్ధిపై మాట్లాడలేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 280బోరుబావులు తవ్వించి ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా అందుకుంటున్నారని ఆయన తెలిపారు. జహిరాబాద్ పార్లమెంట్‌లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సైనికునిగా పనిచేసి సురేష్‌షెట్కార్ గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ దశరత్‌నాయక్, యూత్ అధ్యక్షుడు రాజు, ఫతియోద్దీన్, ఇబ్రహీం, భైరయ్య, ప్రసాద్‌గౌడ్, పీర్‌సింగ్, గోవింద్, ఖయూమ్, రమేష్‌లతో పాటు నాయకులు ఉన్నారు.

10న బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలి

దోమకొండ, ఏప్రిల్ 8:కామారెడ్డి జిల్లా కేంద్రంలో 10న నిర్వహించే బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు మద్దూరి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బైక్‌ర్యాలీ దేవునిపల్లి లక్ష్మీదేవిగార్డెన్ నుంచి జన్మభూమి రోడ్డు, కొత్తబస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా, కమాన్ మీదుగా రాజారెడ్డి గార్డెన్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం రాజారెడ్డి గార్డెన్‌లో ఎంపీ అభ్యర్థీ బీబీపాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిలు హాజరై సమావేశంలో మాట్లాడాతారని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కుంట లక్ష్మారెడ్డి, నత్తి గణేష్, నరేందర్, రవిందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి హుండీ లెక్కింపు

మాచారెడ్డి,ఏప్రిల్ 8:మండలంలోని చుక్కపూర్ గ్రామంలోని లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానం హుండీని దేవదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో లెక్కించారు. ఏడు హుండీలలో సుమారు మూడు నెలలకు గాను రూ.4లక్షల 43 వేల 875 రాగా ఇందులో రూ.40 9060నోట్స్, రూ.34,815 నాణేలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శనివారం కమలాకర్‌రెడ్డి, ఆలయ ఈవో శ్రీధర్‌రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్,లక్ష్మన్ ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు నర్సయ్య, శ్రీధర్ రావు, లక్ష్మీనరసింహులు,సేవా సమి తి సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

'అభివృద్ధి గురించి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం'


సమావేశంలో మాట్లాడుతున్న నరేష్ పీకే

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 8: పది సంవత్సరాలుగా ఎంపీ బీబీ పాటిల్ చేసిన అభివృద్ధి గురించి చర్చించడానికి ఎల్లారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ సాక్షిగా చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధమా అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే అన్నారు. సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీబీ పాటిల్ గురించి సోషల్ మీడియాలో చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను మానుకోవాలని గతంలో సురేష్ షెట్కార్ ఐదు సంవత్సరాలుగా కాంగ్రెస్ ఎంపీగా ఉండి ఎటువంటి అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నాడు. నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ప్రపంచంలో ఉన్న దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని ప్రజలు దేశంలో మరోసారి ప్రధానమంత్రి మోదీ కావాలంటున్నారని ఎవరూ ఎన్ని చెప్పినా ప్రజలు బీజేపీని గెలిపించడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో చెప్పాలని, పెన్షన్ల పెంపు, రైతు రుణమాఫీ, రైతులకు బోనస్, ఇంకా ప్రారంభించలేదని కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు సాయి కిరణ్ యాదవ్, రవి, ప్రవీణ్‌గౌడ్, అంజయ్య, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
దర్శన్	ప్రాజెక్ట్(జడ్)
శాంతి	టిల్ స్క్వేర్
ప్రియా 70	ది ఫ్యామిలీ స్టార్

బాన్సువాడ	
మహేశ్వరి	ది ఫ్యామిలీ స్టార్
వెంకటేశ్వర	మంజుమ్మల్ బాయ్స్

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	100	160	180
వెన్‌కాబ్(కిలో)	100	180	210

